# Format C-1

*( for candidate to publish in Newspapers, TV)*

**Declaration about criminal cases**

**(As per the judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)**

Name and address of candidate : **NAVEEN KUMAR REDDY H.NO:6-56, MODALLAGUDA VILLAGE OF NANDIGAMA MANDAL, RANGA REDDY DISTRICT TELANGANA STATE-509217**

Name of political party : **Bharat Rashtra Samithi**

*(Independent candidates should write "Independent" here)*

Name of Election : **BYE-ELECTION TO TELANGANA STATE LEGISLATIVE COUNCIL FROM MAHABUBNAGAR LOCAL AUTHORITIES' CONSTITUENCY-2024**

*Name of Constituency : **MAHABUBNAGAR LOCAL AUTHORITIES**

I, **NAVEEN KUMAR REDDY,** (name of the candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents

(A) Pending criminal cases

| Sl. No. | Name of Court | Case No. & Dated | Status of Cases(s) | Section(s)of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:164/2024 PSNandigama, RangaReddy District | Pending | U/S 504 and 506 Insult intended to provoke criminal breach of peace, Criminal intimidation |
| 2 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:151/2023 PSNandigama, RangaReddy District | Pending | U/S 141,448,323,147 r/w149 IPC Assembly of 5 or more people is considered as unlawful assembly, House trespass, voluntarily causing hurt, rioting, if an offence be committed by any member of an unlawful assembly |
| 3 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:116/2022 PS Nandigama, Ranga Reddy District | Pending | U/S 307,504 r/w 34 IPC and 3(i)(r)(s), 3(v) SC ST POA Act Attempt to murder, insult intended to provoke breach of peace and SC/ST POA Act. |
| 4 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:242/2021 PS Nandigama, Ranga Reddy District | Pending | U/S 447 504,506 r/w 3(i)(r)(f) of SC/ST POA Act. Criminal trespass, Criminal intimidation, Special Act of SC/ST |
| 5 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:226/2021 PS Nandigama, Ranga Reddy District | Pending | U/S 447 427 IPC Criminal trespass, damage |
| 6 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:97/2021 PS Nandigama, RangaReddy District | Pending | U/S 447,427 506 r/w 34 IPC Criminal trespass, Misceif, Criminal intimidation |
| 7 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | No:177/2020 PS Nandigama, RangaReddy District | Pending | U/S 447,427,506 IPC Criminal trespass damage |
| 8 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:148/2020 PS Nandigama, RangaReddy District | Pending | U/S 447,427 r/w 34 IPC and Section 3(1)(f) of SC/ST POA Act Criminal trespass, mischief, Special Act of SC/ST |
| 9 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:79/2019 PSNandigama, RangaReddy District | Pending | U/S 107 Cr.P.C. Security for keeping the peace in other cases, likely to commit breach of peace or public tranquility |
| 10 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:17/2019 PSNandigama, Ranga Reddy District | Pending | U/S 447,427, IPC3(1)(f)(g) of SC/ST POA Act Criminal trespass, criminal intimidation, SC/ST Special Act |
| 11 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:382/2017 PSNandigama, RangaReddy District | Pending | U/S 419, 420, 468, 471, 342 and 506 r/w 34 IPC Cheating by person, cheating, Forgery for the purpose of cheating using as genuine a forged document which is known to be forged wrongfully confine any person, criminal intimidation. |
| 12 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:320/2017 PSNandigama, RangaReddy District | Pending | U/S 341,506 r/w 34 IPC and section 3 of SC/ST POA Act Cheating, Criminal intimidation, SC/ST POA Act |
| 13 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:319/2017 PS Nandigama, Ranga Reddy District | Pending | U/S 420,447,323,506 r/w 34 IPC Cheating, Criminal trespass, voluntarily causing hurt, criminal intimidation. |
| 14 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:281/2017 PS Nandigama, Ranga Reddy District | Pending | U/S 420, 506 r/w 34 IPC and 386 IPC Cheating, criminal trespass, criminal intimidation extortion by putting a person in a fear of death or grievous hurt |
| 15 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:280/2017 PSNandigama, Ranga Reddy Dist. | Pending | U/S 420,506 r/w 34 IPC Cheating , Criminal intimidation |
| 16 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:279/2017 PSNandigama, Ranga Reddy District | Pending | U/S 447, 341,427,506 r/w 34 IPC Criminal trespass, wrongfully restraining any person, mischief |
| 17 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:256/2017 PSNandigama, Ranga Reddy District | Pending | U/S 420,506 r/w 34 IPC and section 3(1)(f)(g) of SC/ST POA Act Cheating, Criminal trespass, criminal intimidation, SC/ST Special Act |
| 18 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:254/2017 PSNandigama, Ranga Reddy Dist. | Pending | U/S 420,506 r/w 34 IPC Cheating,Criminal Intimidation |
| 19 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:253/2017 PSNandigama, Ranga Reddy District | Pending | U/S 420,506 r/w 34 IPC and Section 3(1)(f)(g) of SC/ST POA Act Cheating, Criminal trespass criminal intimidation, SC/ST Special Act |
| 20 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:252/2017 PS Nandigama, Ranga Reddy District | Pending | U/S 420,506 r/w 34 IPC and section 3(1)(f)(g) of SC/ST POA Act Cheating, criminal trespass, criminal intimidation SC/ST Special Act |
| 21 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:249/2017 PS Nandigama, Ranga Reddy Dist. | Pending | U/s 420IPC Cheating |
| 22 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:248/2017 PSNandigama, RangaReddy District | Pending | U/S 341,506 r/w 34 IPC Wrongfully restraining any person, criminal intimidation, mischief |
| 23 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:246/2017 PSNandigama, Ranga Reddy Dist. | Pending | U/S 420,447,506 IPC Cheating, Criminal trespass Criminal intimidation |
| 24 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:245/2017 PSNandigama, Ranga Reddy Dist. | Pending | U/S. 341,506 IPC Wrongfully restraining any person, criminal intimidation |
| 25 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:244/2017 PSNandigama, RangaReddy District | Pending | U/S 341,427, 506 r/w 34 IPC Wrongfully restraining any person, criminal intimidation ,mischief |
| 26 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:243/2017 PSNandigama, Ranga Reddy Dist. | Pending | U/S 341,506 r/w 34 IPC Wrongfully restraining any person, criminal intimidation |
| 27 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:232/2017 PSNandigama, Ranga Reddy Dist. | Pending | U/S 420 IPC Cheating |
| 28 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:103/2016 PS Kothur now at PS Nandigama, Ranga Reddy District | Pending | U/S 447,427,504,506 r/w 109 IPC Criminal trespass, mischief, insult intended to provoke breach of the peace, criminal intimidation |
| 29 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | Crime No:50/2016 PS Kothur now at PS Nandigama, Ranga Reddy Dist. | Pending | U/S 447,323,506 r/w 34 IPC Mischief, voluntarily causing hurt, criminal intimidation |
| 30 | Hon'ble Prl.J.F.C.M Shadnagar | 128/2012 PS Kothur now at PS Nandigama, Ranga Reddy Dist. | Pending | U/S 447,427 IPC Criminal trespass mischief. |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No | Name of Court & dates(s) of orders(s) | Description of offence(s) & punishment Imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| - | - NA - | - NA - | - NA - |

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.



మృతదేహానికిపూ లమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## ఊర్కొండ వైస్ ఎంపీపీకి పితృవియోగం

ఊర్కొండ, మార్చి 17: మండలంలోని మాదారం గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ సత్తి అరుణ్‌కుమార్ రెడ్డి, తండ్రి మోహన్ రెడ్డి ఆదివారం తెల్లవారు జామున హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్సపొందుతూ మృతి చెందా రు. విషయం తెలియడంతో మధ్యాహ్నం మాదారంలో నిర్వహించిన అంత్యక్రియలకు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వీరారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి, కార్యకర్తలు జంగయ్య, మ్యాకల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాయిలను వేధిస్తే కఠిన చర్యలు



బ్యానర్‌నుఆ విష్కరిస్తున్న షీ టీం ఇన్‌చార్జ్ వెంకటయ్య

నాగర్‌కర్నూల్, మార్చి 17: అమ్మాయిల ను వేధిస్తూ ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని షీ టీం ఇన్‌చార్జ్ వెంకటయ్య హెచ్చరించారు. అదనపు ఎస్పీ రామేశ్వర్ ఆదేశాల మేరకు ఆదివారం నాగర్‌కర్నూల్‌లోని అంబేద్కర్ సార్వత్రిక అధ్యయన కేంద్రంలో షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావంతో అమ్మాయిలపై దాడులు పెరిగిపోతున్నాయని, దీనిని ధైర్యంగా ఎదుర్కోవాలని విద్యార్థినులకు సూచించారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా వేధించినా, బ్లాక్ మెయిల్ చేసినా భయాందోళనకు గురికాకుండా వెంటనే షీటీం నెంబర్ 8712657676 కు లేదా 100కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంటాయన్నారు. సమాజంలో ఎవరైనా బాలికలు, మహిళలను వేధింపులకు గురిచేస్తున్నా, ప్రేమ పేరుతో వేధిస్తున్నా షీటీంకు సమాచారం అందించాలన్నారు. ఆడపిల్లలకు అండగా 24 గంటల పాటు షీటీం అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా తిరుమలేశుడి బ్రహ్మోత్సవాలు

లింగాల, మార్చి 17: మండల కేం ద్రం సమీపంలోని తిరుమలయ్య గుట్టపై మూడు రోజులుగా వైభవంగా కొనసాగుతున్న తిరుమలేశ్వరుడి బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా బల్మూర్, అనంతవరం తదితర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అర్చకుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా బాలకృష్ణ, శమంతకమణి దంపతులు భక్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు రఘునందన్, శ్రీశైలం, వెంకట్‌రానాయణ, భాస్కర్, శ్రీనివాసులు, రమాకాంత్, అశోక్, క్రాంతికుమార్, మనోజ్, శ్రావణ్‌కుమార్, విజయకృష్ణ పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గంపల ఊరేగింపు



గంపలఊ రేగింపుని ర్వహిస్తున్న గ్రామస్తులు

బిజినేపల్లి, మార్చి 17: మండలంలోని మంగనూర్‌లో యాదవుల కులదైవం చౌడేశ్వరీదేవి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు గంపల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో గంపలను అలంకరించి పాత గ్రామం నుంచి డప్పువాయిద్యాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ముగిసిన బ్రహ్మోత్సవాలు**

మండలంలోని మంగనూర్ శివాలయంలో పది రోజులుగా కొనసాగుతున్న మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా శివలింగానికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకాలు, అర్చనలు ప్రత్యేక పూజలు, చక్రస్నాన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత

బిజినేపల్లి, మార్చి 17: మండలంలోని పాలెంలో ఆదివారం మద్యం బాటిళ్లు పట్టుకున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన శేఖర్ తన ఇంట్లో బెల్ట్ షాప్ నిర్వహిస్తూ అక్రమంగా సిట్టింగ్ ఏర్పాటు చేశాడని తెలియడంతో పోలీసు సిబ్బందితో దాడులు నిర్వహించి రూ.10 వేల విలువ గల బీరు, మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రెండు బైకులు ఢీ : ఒకరు మృతి

- మరోము గ్గురికితీ వ్ర గాయాలు

బిజినేపల్లి, మార్చి 17: ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడిన ఘటన బిజినేపల్లి మండలం పాలెం గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం వనపర్తి జిల్లా వీపనగండ్లకు చెందిన బాలకృష్ణ బైక్‌పై నాగర్‌కర్నూల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా సూర్యాపేటకు చెందిన భరత్, అలీ, సిద్ధార్థలు బైక్‌పై బిజినేపల్లి నుంచి నాగర్‌కర్నూల్ వైపు వెళ్తుండగా పాలెం వద్ద ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో సిద్ధార్థ(20) అక్కడికక్కడే మృతి చెందగా, భరత్, అజయ్, బాలకృష్ణ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో నాగర్‌కర్నూల్ జనరల్ దవాఖానకు తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.

## భాషా పండితుల సమస్యలు పరిష్కరించాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 17 : భాషా పండితుల సమస్యలను పరిష్కరించాలంటూ ఆదివారం రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్ ఆధ్వర్యంలో త్రిసభ్య కమిటీ చైర్మన్ కోదండరాంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహులు, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, పండిత పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు చేయించాలి

బిజినేపల్లి, మార్చి 17: రైతులు భూసార తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించాలని వ్యవసాయ శాస్త్రవేత్త సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని తంగారం గ్రామంలో వ్యవసాయ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు లు రెండేళ్లకోసారి తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. నేల స్వభావం తెలుస్తుందని దీంతో పంటలకు కావాల్సిన నత్రజని, భాస్వరం, పొటాష్ వంటివి వ్యవసాయాధికారుల సూచన మేరకు వేయాలన్నారు. అనం తరం పొలాల్లో మట్టి నమూనా సేకరణ, పురుగు మందు పిచికారీ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు.